సాహిత్యం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

27-11-2025,సోమవారం

## మొంథా తుపాన్ ప్రభావం - ఏపీలో భారీ వర్షాలు



.ముఖ్యంగా కాకినాడ తీరంలో సముద్రం ఉప్పొంగి కల్లోలం సృష్టిస్తోంది.

.రాష్ట్రంలోని 22 జిల్లాల్లో స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ప్రకటించింది.

.సముద్రంలో తీవ్ర వాయుగుండం - తుపాన్‌గా మారిన మొంథా

.రేపు రాత్రి తుఫాన్ తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

.నెల్లూరు జిల్లాలో భారీ వర్షాల ప్రభావం

**విజయవాడ, అక్టోబర్27:**మొంథా తుపాన్ వేగంగా బలపడటంతో ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతాల్లో ఉద్రిక్తత నెలకొంది. ముఖ్యంగా కాకినాడ తీరంలో సముద్రం ఉప్పొంగి కల్లోలం సృష్టిస్తోంది.వాతావరణ శాఖ ప్రకారం,ఈ తుపాన్ మచిలీపట్నం-కళింగపట్నం మధ్య తీరం దాటే అవకాశం ఉంది. తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో ప్రభుత్వం జాగ్రత్త చర్యలు చేపట్టి,రాష్ట్రంలోని 22 జిల్లాల్లో స్కూళ్లు,కాలేజీలకు సెలవులు ప్రకటించింది.కాకినాడ జిల్లాలో అక్టోబర్ 31 వరకు, మిగతా జిల్లాల్లో నవంబర్ 1 నుంచి 3 వరకు సెలవులు ఉంటాయని అధికారులు తెలిపారు.అయితే,కర్నూలు మరియు అనంతపురం జిల్లాలకు మాత్రం సెలవులు ఇవ్వలేదు.సముద్రంలో తీవ్ర వాయుగుండం-తుపాన్‌గా మారిన మొంథా వాయుగుండం ప్రస్తుతం చెన్నైకి 600 కి.మీ దూరంలో,విశాఖపట్నానికి 700 కి.మీ, కాకినాడకు 650 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది.వాతావరణ శాఖ అంచనా ప్రకారం,రేపు ఉదయానికి ఇది తీవ్రమైన తుఫాన్‌గా మారి,రాత్రికి తీరం దాటే అవకాశం ఉంది.ఇవాళ కాకినాడ,కోనసీమ,పశ్చిమ గోదావరి,కృష్ణా,బాపట్ల,ప్రకాశం,నెల్లూరు జిల్లాల్లో అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు.తుఫాన్ సమయంలో గంటకు 90-110 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది.ముందస్తు చర్యల్లో భాగంగా బృందాలు సిద్ధంతుపాన్ ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని,మరియు బృందాలు కాకినాడకు చేరుకున్నాయి.తుఫాన్ సమయంలో జరిగే నష్టాన్ని తగ్గించేందుకు అధికారులు అప్రమత్తంగా ఉన్నారు.వాతావరణ శాఖ 7 జిల్లాలకు రెడ్ అలర్ట్,16 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.నెల్లూరు జిల్లాలో భారీ వర్షాల ప్రభావం తుపాన్ ప్రభావంతో నెల్లూరు జిల్లాలో విస్తారంగా వర్షాలుకురుస్తున్నాయి.వాగులు,వంకలు, కాలువలు పొంగిపొర్లడంతో పంటలు నీటమునిగాయి.సోమశిల డ్యాంలో 70,కండలేరు జలాశయంలో 60 నీరు చేరింది.వర్షాల కారణంగా చేపల వేట,చేనేత పనులు నిలిచిపోయాయి. రైతులు పంటల నష్టంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పరిస్థితిని సమీక్షించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి,జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా,ఎస్పీ అజిత వేజెండ్లకు అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు అలర్ట్‌గా ఉండాలని ఆదేశించారు.అటు కాకినాడలో తుఫాన్ తీరం దాటనుండడంతో అక్కడ పరిస్థితులు మరింత క్లిష్టంగా మారే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా విద్యుత్ స్తంభాలు కూలిపోవడం, వైర్లు తెగిపోవడం వంటి సమస్యలను ఎదుర్కొనేందుకు 3 వేలకు పైగా విద్యుత్ స్తంభాలను ముందుగానే సిద్ధం చేశామని మంత్రి తెలిపారు. తుఫాను పూర్తిగా దాటే వరకూ, అధికారులు ఇచ్చే సూచనలు పాటిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉంటే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ప్రభుత్వం చెబుతోంది.





## ఇస్రో మరో బాహుబలి రాకెట్ ప్రయోగానికి సిద్ధం

**న్యూఢిల్లీ, అక్టోబర్27:**భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరో ప్రతిష్టాత్మక అంతరిక్ష మిషన్‌కు సిద్ధమైంది. 2025 నవంబర్ 2న ఎల్వీఎం3ఎం5 రాకెట్ ద్వారా జీ సాట్7ఆర్ అనే భారీ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి ప్రవేశపెట్టేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.శ్రీహరికోటలో సన్నాహాలు పూర్తి ఈ భారీ రాకెట్ ప్రయోగం తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ రెండవ లాంచ్ ప్యాడ్‌లో జరగనుంది.ఇస్రో శాస్త్రవేత్తలు ఇప్పటికే వాహక నౌక అనుసంధాన పనులను పూర్తి చేసి,రాకెట్‌ను లాంచ్ ప్యాడ్‌కు విజయవంతంగా తరలించారు.ఇస్రో శాస్త్రవేత్తలు యుద్ధ ప్రాతిపదికన రాకెట్ అసెంబ్లీ,టెస్టింగ్ పనులు పూర్తి చేస్తూ చివరి దశ సిద్ధతలో ఉన్నారు.వాతావరణ పరిస్థితులు అనుకూలిస్తే నవంబర్ 2 సాయంత్రం రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించనున్నారు.భారత అంతరిక్ష చరిత్రలో మరో మైలురాయి 4400 కిలోల బరువున్న ఈ జీ సాట్7ఆర్ ఉపగ్రహం ఇప్పటివరకు ఇస్రో ప్రయోగించిన వాటిలో అత్యంత బరువైనదిగా నిలుస్తోంది.ఈ ఉపగ్రహాన్ని భూమి నుండి 36,000 కిలోమీటర్ల ఎత్తున ఉన్న జియోసింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లో ప్రవేశపెట్టనున్నారు. ఇది పూర్తిగా స్వదేశీ టెక్నాలజీతో రూపొందించిన ఉపగ్రహం కావడం విశేషం. ఈ ప్రయోగం విజయవంతమైతే ఇస్రో అంతరిక్ష పరిశోధనలో మరో మైలురాయిగా నిలవనుంది.మెరుగైన ఇంటర్నెట్ సేవల కోసం జీ సాట్7ఆర్ 2013లో ఫ్రెంచ్ గయానా నుండి ప్రయోగించిన జీ సాట్7 ఉపగ్రహం యొక్క కాలపరిమితి ముగియడంతో,దానికి ప్రతినిధిగా జీ సాట్7ఆర్ రూపొందించారు.ఈ కొత్త ఉపగ్రహం ద్వారా భారత్‌లోని మారుమూల గ్రామాలు,సముద్ర తీర ప్రాంతాలు,అటవీ ప్రాంతాలకు కూడా స్థిరమైన ఇంటర్నెట్ సేవలు అందించగలగనుంది.అధునాతన కమ్యూనికేషన్ టెక్నాలజీతో నిర్మించిన ఈ ఉపగ్రహం దశాబ్దం పాటు దేశానికి మెరుగైన నెట్‌వర్క్ కనెక్టివిటీ అందించే >>2

## వీధికుక్కలపై సుప్రీం ఆగ్రహం




**న్యూఢిల్లీ, అక్టోబర్27:**దేశవ్యాప్తంగా పెరిగిపోతున్న వీధి కుక్కల సమస్యపై సుప్రీంకోర్టు కఠిన వైఖరి అవలంబించింది.ఆగస్టు 22న ఇచ్చిన తన ఆదేశాల మేరకు ఇప్పటివరకు అఫిడవిట్లు సమర్పించని రాష్ట్రాలపై అసహనం వ్యక్తం చేసింది.తెలంగాణ,పశ్చిమ బెంగాల్ మినహా మిగతా అన్ని రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలకు నోటీసులు జారీ చేసింది.సుప్రీంకోర్టు స్పష్టం చేసింది మేము ఇచ్చిన ఆదేశాలను నిరక్ష్యం చేస్తే చర్యలు తప్పవు.రాష్ట్ర ప్రభుత్వాలు అఫిడవిట్లు దాఖలు చేసి తమ చర్యలపై వివరాలు సమర్పించాలి అని.అదే సమయంలో తెలంగాణ,పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు మాత్రమే ఇప్పటివరకు తమ నివేదికలను సమర్పించినట్లు కోర్టు గుర్తించింది.ఇతర రాష్ట్రాలు ఎందుకు స్పందించలేదో వ్యక్తిగతంగా వివరణ ఇవ్వాలని సీఎస్‌లకు ఆదేశించింది.కోర్టు ఆదేశాల ప్రకారం,వీధి కుక్కల నియంత్రణ,టీకా కార్యక్రమాలు,ఆహార సరఫరా,ఆశ్రయం ఏర్పాట్లపై రాష్ట్రాలు తీసుకున్న చర్యల వివరాలు సమర్పించాల్సి ఉంది.తదుపరి విచారణను నవంబర్ 3కి వాయిదా వేసింది.ఆ రోజున కోర్టు ముందు సీఎస్‌లు హాజరై వివరణ ఇవ్వాల్సి ఉంటుంది.దేశవ్యాప్తంగా పెరుగుతున్న వీధి కుక్కల సమస్యపై రాష్ట్ర ప్రభుత్వాలు సమర్పించాల్సిన అఫిడవిట్లు ఆలస్యం చేసినందుకు సుప్రీంకోర్టు సీఎస్‌లకు సమన్లు జారీ చేసింది.

## జిల్లాల పునర్విభజనపై సీఎం చంద్రబాబుతో క్యాబినెట్ భేటీ



**విజయవాడ, అక్టోబర్27:**ఆంధ్రప్రదేశ్‌లో కొత్త జిల్లాల ఏర్పాటు,రెవెన్యూ డివిజన్లు,మండలాల పునర్విభజనపై ప్రభుత్వం చేపట్టిన కసరత్తు కీలక దశకు చేరుకుంది.రాష్ట్ర పరిపాలనను మరింత సమర్థవంతంగా మార్చడం,ప్రజలకు ప్రభుత్వ సేవలను చేరువ చేయడం,అభివృద్ధిని వేగవంతం చేయడం వంటి లక్ష్యాల నేపథ్యంలో ఈ చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు వెల్లడిస్తున్నారు.ఇప్పటికే జిల్లాల సరిహద్దుల మార్పుపై వచ్చిన ప్రజా అభిప్రాయాలు, ప్రతిపాదనలు సేకరణ పూర్తయింది.ఇప్పుడు వాటిపై తుది నిర్ణయం తీసుకునే దశ మొదలైంది.మంత్రివర్గ ఉపసంఘం కీలక సమావేశంజిల్లాల పునర్విభజన కోసం ప్రభుత్వం గతంలో ఈ విషయంలో ఏడుగురు మంత్రులతో కూడిన ఓ ప్రత్యేక ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది.రాష్ట్రవ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, సామాజిక సంస్థలు, గ్రామస్థాయి వార్డుల నుంచి పెద్ద ఎత్తున అభ్యర్థనలు వచ్చాయి. మొత్తం 200కు పైగా అర్జీలు కమిటీ దృష్టికి వచ్చినట్లు తెలిపింది.వీటన్నింటినీ సమగ్రమంగా పరిశీలించిన కమిటీ,వివిధ జిల్లాల్లోని కలెక్టర్లు, ఆర్‌డీవీలు,తహసీల్దార్ల అభిప్రాయాలను కూడా సేకరించింది.ఈ ఉపసంఘం రేపు మధ్యాహ్నం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో సమావేశం కానుంది.ఈ సమావేశంలో వినతులు,సూచనలు, ప్రతిపాదనలు,ప్రస్తుత భౌగోళిక పరిస్థితులు,రవాణా సౌకర్యాలు,జనాభా పంపిణీ వంటి అంశాలన్నింటిని ముఖ్యమంత్రి పరిశీలిస్తారని అంచనా.నవంబర్ 7న జరిగే మంత్రివర్గ సమావేశం ముఖ్యమంత్రి సూచనల మేరకు తుది నివేదికను కమిటీ సిద్ధం చేయనుంది. ఈ నివేదికను నవంబర్ 7న జరిగే మంత్రివర్గ సమావేశంలో ఆమోదించే అవకాశాలు ఉన్నాయి. జనగణన ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో డిసెంబర్ 31వ తేదీలోగా ఈ మొత్తం ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.వైఎస్సార్‌సీపీ హయాంలో 13జిల్లాలను 26 జిల్లాలుగా మార్చిన విషయం తెలిసిందే.అయితే అప్పట్లో ప్రజల అభిప్రాయాలు,భౌగోళికత,పరిపాలన సౌలభ్యం వంటి ముఖ్య అంశాలను సమగ్రంగా పరిశీలించకపోవడం వల్లచాలా ప్రాంతాల్లో అసంతృప్తి వ్యక్తమైంది.కొన్నిమండలాలుతమసహజ,వాణిజ్య, భౌగోళిక సంబంధాలు దెబ్బతిన్నాయని,విభజన తర్వాత పరిపాలనా సమస్యలు పెరిగాయని స్థానికులు చెప్తున్నారు.ఈ అంశంపై ప్రత్యేక దృష్టి ఈ నేపథ్యంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టింది.ఈ క్రమంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు,ప్రజలు,రాజకీయ నేతల విజ్ఞప్తుల నేపథ్యంలో 26జిల్లాలను 32జిల్లాలు చేసేందుకు ప్రభుత్వం యోచన చేస్తున్నట్లుతెలుస్తోంది.ప్రధానంగా ఆరు కొత్త జిల్లాల ఏర్పాటుపై ఉపసంఘం ముఖ్యమంత్రికి నివేదించనున్నట్లు తెలుస్తోంది.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటుకు ఉపసంఘం >>2



## బంగారం రేట్లు క్షీణించాయి ఇప్పుడు కొనాలా, ఆగాలా?

**న్యూఢిల్లీ, అక్టోబర్27:**అక్టోబర్ 27న భారత్‌లో బంగారం,వెండి ధరలు తగ్గు ముఖం పట్టాయి. డాలర్ విలువ పెరగడం,అమెరికా-చైనా వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గడం వలన సేఫ్ హేవన్‌గా ఉన్న బంగారంపై ప్రభావం చూపింది.ఈ వారం చివరలో జరగబోయే ప్రధాన బ్యాంకుల సమావేశాలను దృష్టిలో ఉంచుకుని ఇన్వెస్టర్లు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు.ముంబైలో బంగారం ధరలు:24క్యారెట్ బంగారం ధరరూ.1,24,480 (10 గ్రాములకు),22 క్యారెట్ బంగారం రూ.1,15,140(10 గ్రాములకు).(ఈ ధరల్లో మరియు మేకింగ్ ఛార్జీలు కలపబడలేదు.)వెండి ధర రూ.1,54,900 (కిలోకు)గా ఉంది.ట్రేడింగ్ అప్‌డేట్: డిసెంబర్ 5,2025 కాంట్రాక్టులలో బంగారంధరలు 1.04తగ్గి రూ.1,22,161 వద్ద ట్రేడ్ అవుతున్నాయి.వెండి కూడా 0.08తగ్గి రూ.1,45,878 వద్ద ఉంది.ఆదివారం నాడు అమెరికా మరియు చైనా ఆర్థిక ప్రతినిధులు ట్రేడ్ డీల్‌పై చర్చలు జరిపారు.అనలిస్ట్ కైలే రొడ్డా మాట్లాడుతూ ఈ ట్రేడ్ ఒప్పంద వార్త మార్కెట్‌కు సానుకూల ప్రభావం చూపింది.కానీ అదే సమయంలో బంగారంపై ఒత్తిడిని సృష్టించింది, అని తెలిపారు.అతను ఇంకాచెప్పారు,ఫైనాన్షియల్ పాలసీలు సడలిస్తే బంగారం దీర్ఘకాలంలో మళ్లీపెరిగే అవకాశంఉంది.భారతదేశంలో బంగారం ధరలను ప్రభావితం చేసే అంశాలు >>2

## దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణకు ఈసీ సిద్ధం - ఈరోజే కీలక ప్రకట!





**న్యూఢిల్లీ, అక్టోబర్27:**దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ఖచ్చితత్వాన్ని పెంచేందుకు కేంద్ర ఎన్నికల సంఘం మరో కీలక అడుగు వేయనుంది.ఈ మేరకు ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ప్రారంభించడానికి ఏర్పాట్లు పూర్తి చేసింది.ఈసీ ఈరోజు సాయంత్రం 4:15 గంటలకు మీడియా సమావేశం ఏర్పాటు చేసింది.ఎన్నికల సంఘం పంపిన ఆహ్వానంలో ప్రెస్ కాన్ఫరెన్స్ వివరాలు మాత్రమే ఉన్నప్పటికీ,ఇది ఓటర్ల జాబితా సవరణపై ప్రకటనగా ఉండబోతోందని అధికార వర్గాలు వెల్లడించాయి.లక్ష్యం-నూటికి నూరు శాతం ఖచ్చితమైన ఓటర్ల జాబితా ఈ సవరణ కార్యక్రమం ద్వారా దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాలను పూర్తిగా పరిశీలించి,ప్రమాదాలు,డుప్లికేట్ పేర్లు,మారిన చిరునామాలు,మరణించిన ఓటర్ల వివరాలను తొలగించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ ప్రక్రియలో యువ ఓటర్ల నమోదుకూ ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నారు.తొలి దశలో 10-15 రాష్ట్రాల్లో సవరణప్రత్యేక సవరణ కార్యక్రమం మొదటి దశలో 10 నుంచి 15 రాష్ట్రాల్లో అమలు చేయనున్నారు.ముఖ్యంగా 2026లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలు తమిళనాడు,పశ్చిమబెంగాల్,కేరళ,అసోం,పుదుచ్చేరి ఈ దశలో ప్రాధాన్యం పొందనున్నాయి.రాబోయే ఎన్నికల నిమిత్తం ఈరాష్ట్రాల్లో ఓటర్ల జాబితాలను పూర్తిగా సక్రమంగా సిద్ధం చేయాలనే ఉద్దేశ్యంతో ఈసీ ముందస్తు చర్యలు తీసుకుంటోంది.రాజకీయ వర్గాల్లో ఎన్నికల సందడిఈ ప్రకటనతో దేశ రాజకీయ వాతావరణంలో ఎన్నికల వేడి మొదలైనట్లే కనిపిస్తోంది.రాజకీయ పార్టీలు ఇప్పటికే తమ ప్రణాళికలను సవరించుకునే పనిలో పడ్డాయి.ఎన్నికల సంఘం నిర్ణయం వచ్చే ఏడాది జరగబోయే రాష్ట్రఎన్నికలకు పునాది వేయనుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.ఎన్నికల సంఘం మీడియాకు పంపిన ఆహ్వానంలో కేవలం ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు మాత్రమే పేర్కొంది. అయితే, ఇది పూర్తిగా ఓటర్ల జాబితాల సవరణకు సంబంధించిన ప్రకటనకేనని అధికార వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

## లొంగుబాటలో మావోయిస్టు టాప్ లీడర్ హిడ్మా?



**ఛత్తీస్‌ఘడ్, అక్టోబర్27:**మావోయిస్టు పార్టీకి మరో ఎదురు దెబ్బ తగలనుందా.?ఆ పార్టీకి చెందిన కేంద్ర కమిటీ నాయకులు మల్లోజుల వేణుగోపాల్ రావు,ఆశన్న,మల్లోజుల కోటేశ్వరరావు సతీమణి సుజాత సహాపలువురు ముఖ్యనాయకులు,వందల సంఖ్యలోక్షేత్రస్థాయిలోని కేడార్‌తెలంగాణ,ఛత్తీస్ ఘడ్, మహారాష్ట్ర పోలీసులకు లొంగిపోవడం తెలిసిందే.వీరి లొంగుబాటును మావోయిస్టు పార్టీ కుట్రగా అభివర్ణిస్తూనే లొంగిపోయిన వారంతా ద్రోహులని పేర్కొనడం విదితమే.అయినప్పటికీ మావోయిస్టుల వరుసలొంగుబాట్లు ఆగడం లేదు. తాజాగాఆదివారం నాడు ఛతీస్‌గాడ్ లోపలువురు రాష్ట్ర,జిల్లా స్థాయి నాయకులు తమ కేడర్తో కలిసి లొంగిపోయారు.ఈ క్రమంలో మావోయిస్టు పార్టీకి మరో గట్టి ఎదురుదెబ్బ తగులబోతోందని ప్రచారం జరుగుతుంది.ఆ పార్టీకి చెందిన ముఖ్య నాయకుడు,పార్టీ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి మాడవి హిడమ్ముయ్‌అలియాస్ హిడ్మా పోలీసులకు లొంగిపోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. తన సహచరులతో పాటు భారీగా ఆయుధాలతో ఆయనలొంగిపోయేందుకు నిర్ణయించి నట్లుగా కూడా చెబుతున్నారు. మల్లోజుల వేణుగోపాల్ రావు, ఆశన్న తరహాలో భారీ కేడర్తో కలిసి లొంగిపోయేందుకు హిడ్మా నిర్ణయించుకున్నట్లు ప్రచారం జరుగుతోంది.హిడ్మామావోయిస్టు పార్టీ కేంద్రకమిటీలో ముఖ్యమైన వారిలోఒకరుగా పేరొందడం తెలిసిందే.ఛతీస్‌గాడ్ లో భద్రతాబలగాలపై జరిగిన అనేక దాడులకు హిడ్మా సూత్రధారిగావుండడం గమనార్హం.గెరిల్లా >>2



## అద్భుత దృశ్యం - శివలింగం వద్ద ప్రత్యక్షమైన నాగు

**శ్రీకాకుళం, అక్టోబర్27:**శ్రీకాకుళం జిల్లాలో నాగపంచమి పర్వదినం సందర్భంగా భక్తులకు విశేషమైన ఘటన కంటపడింది.పలాస మండలంలోని మండశాసనం గ్రామంలో నాగుల చవితిరోజున భక్తులునాగపుట్ట వద్ద పూజలు నిర్వహిస్తుండగా,ఒక్కసారిగా పెద్ద నాగుపాము పుట్టలోంచి బయటకు వచ్చింది.భక్తుల ముందే పుట్ట వద్ద ఉన్న మట్టి పాత్రలో పోసిన పాలను తాగడం చూసి అందరూ ఆశ్చర్యానికి గురయ్యారు.మరుసటి రోజు కాశీబుగ్గలో మరోఅద్భుతం ఈఘటన మరువకముందే, మరుసటి రోజు పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణి వీధిలో మరో అద్భుత దృశ్యం చోటుచేసుకుంది.ఆలయంలోని గర్భగుడిలో శివలింగాన్ని చుట్టుకుని పెద్ద నాగుపాము ప్రత్యక్షమైంది.ఆలయ అర్చకుడు మొదట భయపడ్డా, వెంటనే దీన్ని స్వామివారి మహిమగా భావించి దూరంగా నుంచే పూజలు చేశారు.శివలింగం పక్కన ఇప్పటికే పంచలోహ నాగ విగ్రహం ఉండగా,ఆ పక్కనే ప్రత్యక్షమైన నాగుపాము కూడా అదే విధంగా పడగ విప్పి ఉండటం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది.పాము చాలా సేపు కదలకుండా ఉండటంతో ఆలయ అర్చకుడు స్నేక్ క్యాచర్ ఒంకార్‌ను పిలిపించి,అతను జాగ్రత్తగా పట్టుకుని దానిని సమీపంలోని అడవిలో విడిచిపెట్టాడు.భక్తుల తాకిడి-మహిమగా భావించిన సంఘటన ఈఘటనవార్తగా మారడంతోస్థానిక భక్తులు పెద్దఎత్తున ఆలయానికి చేరుకున్నారు.కార్తీకమాసం ప్రారంభం కావడం, నాగపంచమి పర్వదినం కావడం,ఈ రోజు ఇలాంటి అద్భుతం చోటుచేసుకోవడం >>2

## .ఏపీవైపు దూసుకొస్తున్న తుఫాన్

>> సామర్థ్యం కలిగిఉంది.ఇస్రో దిశలో నిరంతర పురోగతి ఇస్రో ఇప్పటికే పలు విజయవంతమైన ప్రయోగాలతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ఎల్వీఎం3ఎం5 రాకెట్ ప్రయోగం కూడా అదే విజయ పరంపరలో మరో ముఖ్యమైన అడుగుగా భావించబడుతోంది.ఈ ప్రయోగం విజయవంతమైతే,భారతదేశం అంతరిక్ష పరిశోధన రంగంలో సాంకేతికంగా మరింత బలపడే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## క్యాబినెట్ భేటీ

>> ముఖ్యమంత్రికి నివేదించనున్నట్లు తెలుస్తోంది.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటుకు ఉపసంఘం సానుకూలంగా ఉన్నట్టు సమాచారం. మార్కాపురం,కనిగిరి,గిద్దలూరు,యర్రగొండపాలెం, దర్శి నియోజకవర్గాలతో ఈ జిల్లాను ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసినట్లుతెలుస్తోంది.అదేవిధంగా,అమరావతికేంద్రంగాపల్నాడు,ఎన్టీఆర్,గుంటూరు జిల్లాల్లోని కొన్ని నియోజకవర్గాలతో మరోకొత్తజిల్లాఏర్పాటుప్రతిపాదనకూడాఉంది.సచివాలయం,అసెంబ్లీ ఇక్కడే ఉండటం, భవిష్యత్తులో పరిపాలనా కార్యకలాపాలు, ప్రోటోకాల్ విధులు పెరగనున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు సమాచారం.ఏజెన్సీ ప్రాంతంలో రంపచోడవరం, చింతూరు డివిజన్లతో పాటు నాలుగు విలీన మండలాలతో రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక గిరిజన జిల్లా ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనపై కూడా సీఎం వద్ద చర్చ జరగనుంది. రంపచోడవరం నుంచి జిల్లా కేంద్రమైన పాడేరు 187 కి.మీ. దూరంలో ఉండటంతో ఈ ప్రతిపాదనకు ప్రాధాన్యత ఏర్పడింది.రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు కూడా ప్రతిపాదనలు అలానే ఇచ్ఛాపురం,పలాస,పాతపట్నం నియోజకవర్గాలతో పలాస కేంద్రంగా కొత్త జిల్లా ప్రతిపాదనలో ఉంది.ఇక గూడూరు, వెంకటగిరి, సర్వేపల్లి, సూళ్లూరుపేట నియోజకవర్గాలతో కలిపి గూడురు జిల్లా కేంద్రంగా కొత్త జిల్లా ప్రతిపాదనలో ఉంది.అలానే మదనపల్లి,పీలేరు,పుంగనూరు,తంబళ్లపల్లి నియోజకవర్గాలతో మదనపల్లి కేంద్రంగా మరో కొత్త జిల్లా ఏర్పాటుకు ఉప సంఘం ప్రతిపాదించినట్లు సమాచారం.కొత్త జిల్లాలతో పాటు అద్దంకి,మడకశిర సహా 10 కొత్త రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు కూడా ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి.అశాస్త్రీయ విభజనలను సరిదిద్దే అంశం ఒక నియోజకవర్గం రెండు,మూడు రెవెన్యూ డివిజన్ల పరిధిలో ఉండటంతో తలెత్తుతున్న పరిపాలనా ఇబ్బందులను తొలగించేందుకు ఒకే నియోజకవర్గ పరిధిలోకి తెచ్చేలా మార్పులు చేయనున్నారు.ఆదోని వంటి పెద్ద మండలాలను విభజించాలనే వినతులపై కూడా ఈ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు.గత ప్రభుత్వ హయాంలో జరిగిన కొన్ని అశాస్త్రీయ విభజనలను సరిదిద్దే అంశంపైనా దృష్టి సారించారు.కందుకూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కొనసాగించాలా లేక ప్రకాశం జిల్లాలో కలపాలా అనే అంశంపై కూడా ఈ భేటీలో స్పష్టత రానుంది.

## బంగారం రేట్లు క్షీణించాయి ఇప్పుడు కొనాలా, ఆగాలా?

>> అంతర్జాతీయ మార్కెట్ రేట్లు ఇంపోర్ట్ డ్యూటీలు మరియు పన్నులు డాలర్ విలువలో మార్పులు భారతదేశంలో బంగారం కేవలం ఆర్థిక ఆస్తిమాత్రమే కాకుండా సంస్కృతిలో భాగంకూడా.వివాహాలు, పండుగలు వంటి సందర్భాల్లో బంగారం కొనుగోలు ప్రాముఖ్యం సంతరించుకుంటుంది.మార్కెట్ పరిస్థితులు తరచుగా మారుతుంటాయి కాబట్టి, కొనుగోలుదారులు మరియు ఇన్వెస్టర్లు రోజువారీ రేట్లను తెలుసుకుంటూ నిర్ణయాలు తీసుకోవడం మంచిది.

## పృథ్వీ షా డబుల్ సెంచరీ



**ముంబై,,అక్టోబర్27:**భారత క్రికెట్‌లో అత్యంత ప్రతిభావంతుడిగా పేరుపొందిన యంగ్ ఓపెనర్ పృథ్వీ షా మరోసారి తన బ్యాటింగ్ టాలెంట్‌ను చూపించాడు.ఫారం, ఫిట్‌నెస సమస్యల కారణంగా కొంతకాలంగా టీమిండియా జట్టుకు దూరంగా ఉన్నా,దేశవాళీ క్రికెట్‌లో మాత్రం షా వరుసగా అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడుతున్నాడు.తాజాగా రంజీ ట్రోఫీలో జరిగిన మ్యాచ్‌లో అతను డబుల్ సెంచరీ బాదారు.ఛత్తీస్‌గఢ్‌పై మహారాష్ట్ర తరఫున ఆడుతున్న ఈ మ్యాచ్‌లో పృథ్వీ షా 144 బంతుల్లోనే తన డబుల్ సెంచరీ పూర్తి చేయడం విశేషం. ఇది రంజీ హిస్టరీలో ఎలైట్ గ్రూప్‌లో రెండో వేగవంతమైన డబుల్ సెంచరీగా నమోదైంది. అతని ఇన్నింగ్స్ మొత్తం దూకుడుతో సాగింది.29 ఫోర్లు,5 భారీ సిక్సర్లతో 156 బంతుల్లో మొత్తం 222 పరుగులు చేశాడు.

## చనిపోతూ కసి తీర్చుకున్న పాము.

**మధ్యప్రదేశ్,అక్టోబర్27:**మధ్యప్రదేశ్‌లో ఘోర విషాదం చోటుచేసుకుంది.ఇంటి ముందు పెరిగిన గడ్డిని తొలగిస్తుండగా ఓ యువతి విషపూరిత పాముకాటుతో మృతి చెందింది.ఈ ఘటన మురైనా జిల్లా సబల్‌గఢ్ సమీపంలోని గ్రామంలో ఆదివారం జరిగింది.భర్తి కుశ్వాహ్ అనే యువతి ఉదయం ఇంటి బయట గడ్డి కట్ చేయడానికి గ్రాస్ కట్టర్ ఉపయోగించింది. గడ్డిలో దాగి ఉన్న పామును ఆమె గమనించలేదు.కట్టర్ తాకడంతో పాము మూడు ముక్కలైంది.కానీ తల భాగం ఇంకా కదులుతుండగా,ఆ పాము చివరి శ్వాసలోనే కుశ్వాహ్‌ను కాటేసింది.విషం వేగంగా శరీరమంతా వ్యాపించడంతో ఆమె అపస్మారక స్థితిలో పడిపోయింది. కుటుంబ సభ్యులు తొలుత స్థానిక వైద్యుడిని సంప్రదించినా ప్రయోజనం లేకపోవడంతో ఆసుపత్రికి తరలించారు. అయితే వైద్యులు ఆమె అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు.ఈ సంఘటనతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.స్థానికులు గ్రాస్ కట్టర్ వాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.

## ఢిల్లీ యాసిడ్ దాడి కేసులో అనూహ్య మలుపు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 27:** ఢిల్లీలో ఓయువతి పై జరిగిన యాసిడ్ దాడి దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది.ఈ కేసుపై జాతీయ మహిళా కమిషన్ తీవ్రంగా స్పందించింది.నిందితులను వెంటనే అరెస్టు చేయాలని,బాధితురాలికి మెరుగైన వైద్యం,నష్టపరిహారం అందించాలని ఢిల్లీ పోలీసులను ఆదేశించింది. అయితే ఈ యాసిడ్ కేసు నేడు అనూహ్య మలుపు తిరిగింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న వ్యక్తి భార్య బాధితురాలి తండ్రిపైనే లైంగిక వేధింపుల, బ్లాక్మెయిల్ ఆరోపణలతో పోలీసులకు ఫిర్యాదు చేసింది.గతంలో తాను ఆయన వద్ద పనిచేసేటప్పుడు తనను లైంగికంగా వాడుకుని,ప్రైవేట్ వీడియోలతో బ్లాక్ మెయిల్ చేశాడని ఆమె తన ఫిర్యాదులో పేర్కొంది.ఊహించని మలుపుతో కేసుదర్యాప్తు మరింతసంక్లిష్టంగామారింది.కాలేజీ విద్యార్థినిపై యాసిడ్ దాడి వాయవ్య ఢిల్లీలోని అశోక్ విహార్ లో 20ఏళ్ల కాలేజీ విద్యార్థినిపై ఆదివారం యాసిడ్‌దాడి జరిగిన విషయం తెలిసిందే.లక్ష్మీబాయ్ కాలేజీ సమీపంలో మోటార్బైకిల్పై వచ్చిన ముగ్గురు యువకులు



ఆమెను అడ్డగించారు.ప్రధాన నిందితుడు ఇషాన్యా సిడ్ బాటిల్ తీసుకురాగా,అర్మాన్ అనే మరో వ్యక్తి ఆమెపై యాసిడ్ విసిరాడు.ముఖాన్ని కాపాడుకునే ప్రయత్నంలో బాధితురాలి చేతులకు గాయాలయ్యాయి.కాగా బాధితురాలు,నిందితుడు ఇద్దరూ ముకుంద్‌పూర్ ప్రాంతానికి చెందిన వారేనని పోలీసులు తెలిపారు.కొన్ని నెలలుగా ఇషాన్ తన సోదరిని వేధిస్తున్నాడని,గత నెలలో ఆమె అతడిని నిలదీసిందని బాధితురాలి సోదరుడు మీడియాకు తెలిపాడు.ప్రస్తుతం బాధితురాలికి ప్రాణాపాయం లేదని వైద్యులు వెల్లడించారు.

## ఇందిరమ్మ ఇండ్ల బిల్లులలో రూ.60వేల కోత

**హైదరాబాద్, అక్టోబర్27:**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇందిరమ్మ ఇళ్లను నిరుపేదలకు ఇచ్చేందుకు నిర్ణయించింది.ఇందుకోసం కసరత్తులు చేస్తున్నది.నిరుపేదలకు ప్రభుత్వం ఉచితంగా భూమితో పాటు గృహ నిర్మాణానికి ఆర్థిక సాయం అందిస్తున్నది.దీనికోసం రూ.5 లక్షలు ఇస్తున్నది.ఇందులో స్లాబ్ వేశాక రూ.2లక్షలు మంజూరు చేస్తున్నది.దీనికోసం కొత్త మార్గదర్శకాలను కూడా జారీ చేసింది.జీ+1 విధానంలో ఇళ్లు నిర్మించుకునే అవకాశాన్ని ఇచ్చింది.అయితే తాజాగా స్లాబ్ వేశాక ఇచ్చే రూ.2లక్షల రూపాయల్లో రూ.60వేలు కోతతో ఇవ్వనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.మంత్రి ప్రకటన బట్టి రూ.2లక్షల్లో కేవలం రూ.1.40 లక్షలు మాత్రమే అందుతాయి.ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇంతవరకు ఇంటి శ్లాబ్ నిర్మాణం పూర్తయ్యాక లబ్ధిదారుల ఖాతాల్లో రెండు లక్షల రూపాయలు జమ చేయబడేవి. కానీ ఇప్పుడు ప్రభుత్వం ఆ మొత్తాన్ని తగ్గించి రూ. 1.40 లక్షలకు పరిమితం చేసింది. ఈ మార్పు వెనుక ఉన్న ఉద్దేశ్యం పథకం నిధుల సమర్థ వినియోగం, ఉద్యోగ హామీ కార్యక్రమం సమన్వయం, మరియు కేంద్ర మార్గదర్శకాల ప్రకారం పనుల సరైన పంపిణీ అనే అంశాలపై దృష్టి సారించడమే.చివరి విడతలో ..1 లక్షతో పాటు మిగతా రూ. 60 వేల రూపాయలు మొత్తం మొత్తంగా జమ చేయనుంది. ఈ కొత్త విధానం ద్వారా పథక అమలు పరదర్శకంగా సాగి, వాస్తవ లబ్ధిదారులు నిధులు సమయానికి పొందే అవకాశం పెరుగుతుంది. ఇల్లు నిర్మాణంలో నాణ్యతతో పాటు పారదర్శక వ్యవస్థకు ఇది తోడ్పడుతుంది. తద్వారా గ్రామీణ అభివృద్ధి, గృహనిర్మాణ ప్రోత్సాహం, మరియు ఉపాధి విస్తరణ లక్ష్యాలు సమకాలంలో చేరుకుంటాయి.

## ఇళ్ల నుంచి బయటికి రావొద్దు - మంత్రి అనిత



**విజయవాడ, అక్టోబర్27:**మొంథా తుఫాన్ రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం అత్యంత అప్రమత్తతతో వ్యవహరిస్తోంది.ప్రజల భద్రతకే ప్రాధాన్యతనిస్తూ అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని హోంమంత్రి అనిత విజ్ఞప్తి చేశారు.తుఫాన్ సమయంలో బలమైన ఈదురు గాలులు,కుండపోత వర్షాలు సంభవిస్తాయని హెచ్చరికలు రావడంతో రోడ్లపై చెట్లు,స్తంభాలు కూలే ప్రమాదం ఉందని ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఏ పరిస్థితినైనా ఎదుర్కొనేలా విభాగాల మధ్య సమన్వయాన్ని పెంచి ప్రభుత్వం పలు ముందస్తు చర్యలు చేపట్టింది.తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్ల కోసం ఇప్పటికే హెలిప్యాడ్లు సిద్ధం చేశామని మంత్రి తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో చిక్కుకుపోయిన వారిని రక్షించేందుకు బెంగళూరు,చెన్నై,హైదరాబాద్‌ల నుంచి నేవీ హెలికాప్టర్లను రప్పించే ఏర్పాట్లు చేస్తున్నారు.అదనంగా,విపత్తు నిర్వహణ బృందాలు, అగ్నిమాపక సిబ్బంది, వైద్య సిబ్బందిని సైతం ప్రభావిత జిల్లాల్లో మోహరించారు. అవసరమైతే ఇంకా అదనపు దళాలను పంపేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వం పేర్కొంది.అటు కాకినాడలో తుఫాన్ తీరం దాటనుండడంతో అక్కడ పరిస్థితులు మరింత క్లిష్టంగా మారే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా విద్యుత్ స్తంభాలు కూలిపోవడం,వైర్లు తెగిపోవడం వంటి సమస్యలను ఎదుర్కొనేందుకు 3 వేలకు పైగా విద్యుత్ స్తంభాలను ముందుగానే సిద్ధం చేశామని మంత్రి తెలిపారు. తుఫాను పూర్తిగా దాటే వరకూ,అధికారులు ఇచ్చే సూచనలు పాటిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉంటే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ప్రభుత్వం చెబుతోంది.

## 100 ఎకరాల్లో భారీ గోశాల నిధుల మంజూరు

**హైదరాబాద్, అక్టోబర్27:**తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద,అత్యంత ఆధునిక గోశాల నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోయాయి.హైదరాబాద్ నగరంలో నిరాదరణకు గురవుతున్న గోవులకు సురక్షిత ఆశ్రయం కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది.రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం,ఎన్కేపల్లి గ్రామంలో 100 ఎకరాల సువిశాల ప్రభుత్వ భూమిలో దీనిని ఏర్పాటు చేయనున్నారు.ఈ నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.157 కోట్లతో పాలనాపరమైన అనుమతులు మంజూరు చేయడంతో పనులు వేగవంతమయ్యాయి.హెచ్ఎండీఏ పర్యవేక్షణ,భూమి అప్పగింత హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలోని హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ ఈ ప్రాజెక్టును పర్యవేక్షిస్తోంది. ప్రభుత్వ ఉత్తర్వుల నేపథ్యంలో రెవెన్యూ అధికారులు గోశాల నిర్మాణానికి కేటాయించిన భూమిని పూర్తిస్థాయిలో సర్వే చేసి, హద్దులు నిర్ణయించి హెచ్ఎండీఏకు అధికారికంగా అప్పగించారు. ప్రస్తుతం అధికారులు ఆ స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, టెండర్ల ప్రక్రియను ప్రారంభించారు.ఈ ప్రక్రియ పూర్తి కాగానే నిర్మాణ పనులు మొదలుకానున్నాయి.నిరుపేద కుటుంబాలకు మానవతా సాయం గోశాలకు కేటాయించిన ప్రభుత్వ భూమిని గత కొన్నేళ్లుగా సుమారు 40 నిరుపేద కుటుంబాలు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాయి.గోశాల నిర్మాణం వల్ల తమ జీవనోపాధి దెబ్బతింటుందని వారు ఆందోళన వ్యక్తం



చేశారు.స్పందించిన హెచ్ఎండీఏ అధికారులు వారితో చర్చలు జరిపి, ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపారు.ప్రతి కుటుంబానికి అదే ప్రాంతంలో 300 గజాల నివాస స్థలం కేటాయించడంతో పాటు,కుటుంబంలో ఒకరికి గోశాలలోనే ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు.అధికారుల సానుకూల స్పందనతో సంతృప్తి చెందిన ఆ కుటుంబాలు భూమిని అప్పగించేందుకు అంగీకరించాయి. ఈ మెగా గోశాల నిర్మాణం పూర్తయితే హైదరాబాద్ నగరంలో వేలాది గోవులకు సురక్షితమైన ఆశ్రయం లభించనుంది.

## నవంబర్ 1 నుంచి కొత్త ఆన్‌లైన్ సౌకర్యం




**వాషింగ్టన్, అక్టోబర్25:**ఆధార్ కార్డులో వివరాలు సరిచేయాలంటే ఇప్పటివరకు ఆధార్ సేవా కేంద్రాలకు వెళ్లి గంటల తరబడి క్యూ లో నిలబడి టోకెన్ తీసుకోవాల్సి వచ్చేది.పేరు,పుట్టిన తేదీ లేదా చిరునామా వంటి చిన్న మార్పులకైనా ఒకరోజంతా సమయం పట్టేది.కానీ,ఈ సమస్య ఇక ఉండదని యూఐడీఏఐ ప్రకటించింది.నవంబర్ 1 నుంచి ప్రజలు ఇంట్లో నుంచే ఆధార్ వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసుకునే అవకాశం పొందబోతున్నారు.పేరు,చిరునామా, పుట్టిన తేదీ,లింగం,మొబైల్ నెంబర్ వంటి వివరాలుఇప్పుడు ఆన్‌లైన్ ద్వారా సులభంగామార్చుకోవచ్చు.యూఐడీఏఐ తెలిపిన వివరాల ప్రకారం,ఈ కొత్త విధానం ద్వారా ఆధార్ అప్‌డేట్ ప్రక్రియమరింత వేగంగా,పారదర్శకంగా, సురక్షితంగా మారనుంది. అయితే బయోమెట్రిక్ అప్‌డేట్స్ (ఫింగర్‌ప్రింట్స్ ,ఐరిస్ స్కాన్) కోసం మాత్రం ఆధార్ సేవా కేంద్రాలకే వెళ్లాల్సి ఉంటుంది.ఇక ఫీజుల విషయానికి వస్తేపేరు, చిరునామా మార్పులు:75 బయోమెట్రిక్ అప్‌డేట్:125,15ఏళ్లలోపుపిల్లల బయోమెట్రిక్ అప్‌డేట్:ఉచితం యూఐడీఏఐ ప్రజలకు ఆన్‌లైన్ సౌకర్యాన్ని అందించడం ద్వారా ఆధార్ సేవా కేంద్రాల వద్ద రద్దీ తగ్గి,సమయం ఆదా అవుతుందని ఆశాభావం వ్యక్తం చేసింది.

## విదేశీ యూట్యూబర్‌పై పేడ చల్లిన వీడియో వైరల్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 27:**కర్ణాటకలో ఇటీవల జరిగిన సంప్రదాయ పండుగలో చోటుచేసుకున్న ఒక సంఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.ఆపండుగలో పాల్గొన్న అమెరికన్ యూట్యూబర్ టైలర్ ఒలివెరాపై స్థానికులు ఆవుపేడ చల్లడంతో,ఆయనపూర్తిగా అందులో మునిగిపోయారు. ఈదృశ్యాల వీడియోలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి.గోరెహబ్బ పండుగలో వివాదం కర్ణాటకలో దీపావళి వేళ జరుపుకునే ప్రత్యేక పండుగ గోరెహబ్బలో ప్రజలుఒకరిపై ఒకరు ఆవు పేడనుచల్లుకోవడం సాంప్రదాయంగా జరుగుతుంది.అక్కడి ప్రజలు గ్రామ దేవత బీరేశ్వర స్వామి ఆవు పేడ నుంచే అవతరించారని నమ్మకం ఉంది. అందువల్ల ప్రతి సంవత్సరం ఈ పండుగను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు.ఈ సంవత్సరం ఆ వేడుకల్లో పాల్గొన్న టైలర్ ఒలివెరా వీడియోను తన యూట్యూబ్ ఛానెల్‌లో అప్‌లోడ్ చేశారు.ఆయన సేఫ్టీ గాగుల్స్,షర్ట్ ధరిచి ఆవు పేడ మధ్యలో పాల్గొన్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.సోషల్ మీడియాలో విమర్శలు ఈవీడియో పై నెటిజన్లు విభిన్నంగాస్పందిస్తున్నారు. కొందరు భారతీయులు ఇలా ఒక విదేశీ యూట్యూబర్‌ను పేడలో ముంచడం ద్వారా దేశపరువు తీసారు అనికామెంట్లు చేస్తున్నారు.మరోవైపు, ఇంకొంత



మంది ఈ సంఘటనను తప్పుగా చూపించారని, పండుగ వెనుక ఉన్న భక్తి, సాంప్రదాయాన్ని గౌరవించాల్సినఅవసరం ఉందని అంటున్నారు.యూట్యూబర్ స్పందనవీడియోపై వస్తున్న విమర్శల నేపథ్యంలో టైలర్ ఒలివెరా కూడా స్పందించాడు.నేను ఈ అనుభవం కోసం 10,000 మైళ్ల దూరం ప్రయాణించి వేలడాలర్లు ఖర్చుచేశాను.భారత సాంస్కృతిక సంప్రదాయాన్ని అనుభవించడమే నా ఉద్దేశ్యం" అని ఆయన స్పష్టం చేశారు.

## ఉరిశిక్ష వేసినా పర్వాలేదు.. త్వరగా విచారణ పూర్తి చేయండి



**కన్నడ్, అక్టోబర్27:**కన్నడ సినీ పరిశ్రమలో ప్రముఖనటుడు దర్శన్ ప్రస్తుతం అభిమాని హత్య కేసులో జైలులో ఉన్నాడు. రెణుక ప్రియ హత్య కేసు విచారణ కొనసాగుతుండగా,అతనికి బెయిల్ లభించకపోవడంతో పరిస్థితులు మరింత క్లిష్టంగా మారాయి.తాజాగా ఈ కేసులో సంచలన వ్యాఖ్యలు వెలుగులోకి వచ్చాయి.దర్శన్ జైలులో తనకు కనీస సౌకర్యాలు కూడా ఇవ్వడం లేదని,ఇలా అవమానకర పరిస్థితుల్లో జీవించలేనని తన న్యాయవాది సునీల్ ద్వారా కోర్టుకు చెప్పించాడు.బెయిల్ కోసం 20 సార్లు పిటిషన్లు–కానీ ఫలితం లేదు దర్శన్ ఇప్పటివరకు 20 సార్లు బెయిల్ పిటిషన్లు దాఖలు చేశాడు.కానీ ఒక్కసారి కూడా కోర్టు ఆ పిటిషన్లను పరిగణనలోకి తీసుకోలేదని తెలిపారు.విచారణ సాగుతున్నప్పటికీ, కేసు తీవ్రత దృష్ట్యా కోర్టు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది.అయితే,ఇది దర్శన్ మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని న్యాయవాది వాదించారు.విచారణను త్వరగా పూర్తి చేసి శిక్ష విధిస్తే అనుభవించడానికి దర్శన్ సిద్ధంగా ఉన్నాడని ఆయన పేర్కొన్నారు.వెన్నునొప్పి సమస్య తిరగబెట్టిందని,తనకు సైనేడ్ ఇస్తే తినిఆత్మహత్య చేసుకుంటానని దర్శన్ గతంలో చేసిన వ్యాఖ్యలను న్యాయవాది సునీల్ ఈ సందర్భంగా కోర్టుకు గుర్తు చేశారు.వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వు చేసి తదుపరి విచారణను ఈ నెల 29వ తేదీకి వాయిదా వేసింది.

## చిరంజీవి సినిమాలో కార్తీ

**టాలీవుడ్, అక్టోబర్27:**మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. ఆయన లైన్‌లో ఉన్న అత్యంత క్రేజీ సినిమాల్లో ఒకటి బాబీ కొల్లి (కె.ఎస్. రవీంద్ర) దర్శకత్వంలో వచ్చే మెగా 158.చిరు బర్త్ డే సందర్భంగా అనే వర్కింగ్ టైటిల్స్‌తో ఈ ప్రాజెక్ట్ అధికారికంగా ప్రకటించబడింది.బ్లాక్‌బస్టర్ డెలివర్అప్పటి నుంచే ఈ సినిమా పై భారీ ఎక్స్‌పెక్టేషన్స్ నెలకొన్నాయి.బాబీ గతంలో చిరు తో చేసిన ‘వాల్తేరు వీరయ్య సూపర్ హిట్ కావడంతో,ఈ జోడి మరోసారి బ్లాక్‌బస్టర్ డెలివర్ చేస్తుందన్న నమ్మకం ఫ్యాన్స్‌లో గట్టిగానే ఉంది.చిరంజీవి–బాబీ కాంబినేషన్ లో తెరకెక్కిన ‘వాల్తేరు వీరయ్య సినిమా 2023 సంక్రాంతికి విడుదలై బాక్సాఫీస్ దగ్గర రూ.230 కోట్లకి పైగా గ్రాస్ వసూలు చేసింది.ఇందులో మాస్ మహారాజా రవితేజ కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే.వీరయ్య తమ్ముడిగా పవర్‌ఫుల్ పోలీసాఫీసర్‌గా రవితేజ ఎనర్జిటిక్ పర్ఫార్మన్స్ సినిమాకి మేజర్ ప్లస్అయింది.సినిమా విజయంలో మరో కీలక పాత్ర ఇదేనని చెప్పాలి.అయితే ఇప్పుడు సినిమాకి కూడా బాబీ ఇదే



ఫార్ములా ఫాలో అవుతున్నారట.ఈ క్రమంలో కోలీవుడ్ స్టార్ హీరో కార్తీని ఈ ప్రాజెక్ట్ లో భాగం చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది.బాబీ సినిమాలో చిరంజీవితో కార్తీ స్క్రీన్ షేర్ చేయబోతున్నారని తమిళ వర్గాలు పేర్కొన్నాయి.ఇది కేవలం గెస్ట్ అప్పియరెన్స్ కాదని, ఫుల్ లెన్త్ పవర్‌ఫుల్ రోల్ అని అంటున్నారు.చిరు ప్రధాన పాత్ర పోషిస్తుండగా, కార్తీ కూడా ఆయనతో పాటు ఒక ముఖ్యమైన పాత్రలో కనిపిస్తారని చెబుతున్నారు.

## టీ20 సిరీస్.. టీమిండియాలో భారీ మార్పులు




**న్యూఢిల్లీ, అక్టోబర్27:**భారత్ఇప్పుడు ఆస్ట్రేలియాతో జరగబోయే టీ20 సిరీస్‌కోసం అన్నిఏర్పాట్లు పూర్తి చేస్తోంది. ఇటీవల ముగిసిన వన్డే సిరీస్‌లో భారత్ 12తో ఓటమి చవిచూసిన విషయం తెలిసిందే.మొదటిరెండు మ్యాచ్‌ల్లో భారత్ ఆశించిన స్థాయి ప్రదర్శన ఇవ్వకపోయినా,మూడో మ్యాచ్‌లో మాత్రం రోహిత్‌శర్మ,విరాట్ కోహ్లీ బలమైనఅదరగొట్టారు.రోహిత్‌శర్మ 121. పరుగులు,విరాట్ కోహ్లీ 74.పరుగులు చేసి భారత్‌కు ఘన విజయం అందించారు.ఈ మ్యాచ్ తర్వాత టీమిండియా ఉత్సాహాన్ని తిరిగిపొందింది.ఇప్పుడు అందరిదృష్టి జరగబోయేటీ 20సిరీస్‌పైకేంద్రీకృతమైంది.మొత్తం 5మ్యాచ్‌లతో జరిగేఈసిరీస్ అక్టోబర్ 29 నుంచి ప్రారంభం కానుంది.ఈ సిరీస్‌కు సంబంధించి జట్టుమార్పులపై ఇప్పటికే విస్తృతంగా చర్చ జరుగుతోంది.వన్డే సిరీస్ లో భాగంగా ఆడినఅనేక ప్రధాన ఆటగాళ్లకుసెలక్టర్లు విశ్రాంతి ఇచ్చినట్లు సమాచారం.ముఖ్యంగా రోహిత్ శర్మ,విరాట్‌కోహ్లీ,కేఎల్‌రాహుల్,శ్రేయస్ అయ్యర్,మహ్మద్ సిరాజ్,ప్రసిద్ధ్ కృష్ణ వంటి కీలక ఆటగాళ్లు ఈటీ20 సిరీస్‌లో కనిపించరు. రోహిత్‌శర్మ,విరాట్ కోహ్లీ టీ20 ఫార్మాట్ నుండి అధికారికంగా రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో,ఈఫార్మాట్‌లో వారి స్థానాలను భర్తీచేయడం ఒకప్రధాన సవాలుగా మారింది.మిగతా ప్లేయర్లకు అయితే రాబోయే సుదీర్ఘ షెడ్యూల్‌ను దృష్టిలో పెట్టుకుని విశ్రాంతి ఇచ్చినట్లు తెలుస్తోంది.తమ ప్రతిభను నిరూపించుకునే అసలైన అవకాశం ఈ నేపథ్యంలో టీ20 సిరీస్ కోసం పూర్తిగా నూతన బ్యాటింగ్ కాంబినేషన్‌తో టీమిండియా బరిలోకి దిగనుంది.యువ ఆటగాళ్లకు ఇది తమ ప్రతిభను నిరూపించుకునే అసలైన అవకాశం.ఈసిరీస్‌లో స్టార్‌బ్యాట్స్‌మన్ సూర్యకుమార్ యాదవ్ జట్టుకు నాయకత్వం వహించనున్నాడు.గత కొంతకాలంగా టీ20 ఫార్మాట్‌లో సూర్యకుమార్ యాదవ్ అద్భుత ప్రదర్శన కనబరుస్తూ,తాను వరల్డ్‌క్లాస్ బ్యాటర్ అని నిరూపించుకున్నాడు.అందుకే అతడిపై ఇప్పుడు మరింత బాధ్యత పడింది.అలాగే శుభ్‌మన్ గిల్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించడం మరో ముఖ్య అంశం.తుది జట్టు సూర్యకుమార్ యాదవ్(కెప్టెన్),శుభ్‌మన్‌గిల్(వైస్‌కెప్టెన్),అభిషేక్ శర్మ,తిలక్‌వర్మ,శివమ్‌దూబే, నితీష్‌కుమార్ రెడ్డి, అక్షర్‌పటేల్,జితేష్‌శర్మ(వికెట్‌కీపర్),వరుణ్‌చక్రవర్తి,జస్‌ప్రీత్ బుమ్రా,అర్షదీప్ సింగ్,కుల్దీప్‌యాదవ్, హర్షిత్ సంకేత్ రావ్,హర్షిత్ సంకేత్ రవ్, వాషింగ్టన్ సుందర్.